వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 13 డిసెంబర్ 2023

## 21వ డివిజన్ ఇన్‌ఛార్జి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ

కడప వైద్యవిభాగం, డిసెంబరు12 ప్రభాతవార్త



నగరంలోని 21వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ పోలిట్ బ్యూరోసభ్యుడు శ్రీని వాస రెడ్డి, కడప టీడీపీ ఇన్‌ఛార్జి మాధవి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. 21వ డివిజన్ ఇన్‌ఛార్జి సుబ్బరాయుడు, యశ్వంత్‌లు ఆధ్వ ర్యంలో వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి తెదేపా ప్రభుత్వానికి ఓటు వేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపే రాష్ట్రానికి భవిష్యత్తు అని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వంలో జరిగే అక్రమాలు, అన్యాయాలు ప్రజలకు వివరించారు. తెదేపా మేనిఫెస్టో వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన రాంప్రసాద్‌రెడ్డి

# డికెటీ భూములపై నాయకుల కన్ను?

## అసైన్మెంట్ చట్టానికి తూట్లు



రాయచోటి, డిసెంబర్12, ప్రభాత వార్త :

రాయచోటి నియోజకవర్గం పరిధిలోని రామాపురం, లక్కిరెడ్డి పల్లె, సంబేపల్లె, రాయచోటి, గాలివీడు, చిన్నమండ్యెం, మండలాల్లో ప్రభుత్వ అనుబంధ భూములు క్రయ విక్రయాలు జరపకూడదనే ప్రభుత్వ నిబంధ అమలు కావడం లేదు. ప్రధాన రహదారులకు పక్కనున్న డీకేటీ భూములపై అధికార పార్టీ నేతల కన్ను పడింది. డీకేటీ పట్టాలు ప్రభుత్వ అవసరాలకు తీసుకుంటారన్న ఆందోళన సృష్టించి పేదలు మెత్తబడగానే వారి నుండి కారు చౌకగా కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికే భూదందాలు అనేకం వెలుగు చూస్తున్నాయి. రామాపురం మండలం సరస్వతి పల్లె బీదవాండ్లపల్లె గోపగుడిపల్లె, పంచాయితీల పరిధిలో భూ ఆక్రమణలు జోరందుకున్నాయి. పాత డీకేటీ పట్టాలు ఉన్న యజమానులను బెద రించి ఆక్రమించుకొని ఒక్కొక్కరికి పది నుండి 20 ఎకరాల వరకు ఆక్రమించు కున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో డికేటీ భూములను దాదాపు 500 ఎకరాలు ఉన్నాయి. గతంలో కొందరికి డికేటీ పట్టాలు ఇవ్వడం జరిగింది. చాలా మంది డికేటీ భూములను ఇతరులకు అమ్ముకున్నట్లు తెలుస్తుంది. డీకేటీ భూములను అమ్ముకోవడం కొనడం చట్టరిత్యా నేరం అయినా అధికారాన్ని అడ్డుపెట్టుకొని కొందరు నాయకులు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అలాగే డికేటీ పట్టాలు క్రయ విక్రయాలు సాగించేవారు. పట్టా పత్రాలో ఆ భూములకు అనుకొని ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారు. రహ దారుల ప్రక్కన ఉన్న భూములు ఎకరా 10 నుండి 20 లక్షలు ధర పలుకుతోంది.

గతంలో లక్కిరెడ్డిపల్లె మండలం చుట్టూ ఐదు కిలోమీటర్ల లోపు వందలాది ఎకరాల డీకేటీ ప్రభుత్వ భూములు ఉన్నాయి. గతంలో చాలా మంది భూములకు పట్టాలు పొందారు. పంట పొలాలు సాగు చేయకపోవడంతొ వృదా గా ఉన్న ఈ భూములను కొందరు నాయకులు కొనుగోలు చేశారు. రాయచోటి వేంపల్లె జాతీయ రహదారిగా మార్పు చేస్తుండడంతో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ప్రభు త్వ భూముల్లో చాలా చోట్ల చెట్లను తొలగించి చదును చేసి ఆక్రమించు కుంటున్నా రెవెన్యూ అధికారులు మాత్రం చూసీచూడనట్లు ఆరోపణలు వస్తున్నాయి.

### తహశీల్దారు కార్యాలయం అవినీతి మయం
### ఒక్కో పనికి ఒక్కో రేటు...లంచం ఇవ్వకుంటే ప్రదక్షిణలే....

రాయచోటి నియోజకవర్గం పరిధిలోని రామాపురం, లక్కిరెడ్డిపల్లె, సంబేపల్లె చిన్నమండెం తహశీల్దారు కార్యాలయంలో అవినీతి మయంగా మారి పోయాయి. లంచం ఇస్తేనే పనులు జరిగే దుస్థితికి దిగజారిపోయాయి. కార్యా లయ సిబ్బంది అవినీతి దందాతో వివిధ రకాల పనుల కోసం వచ్చే సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతున్నట్లు సమాచారం. ఇదేమని ప్రశ్నిస్తే వారి పనులు కాకుండా తిప్పుకుంటూ ఇక్కట్లు పెడుతున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. రైతులు తమ పొలాలు అమ్ముకోవాలంటే భూములు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు అయి ఉండాలి. ఆ భూములు విలువను బట్టి ఆన్‌లైన్ చేయాలంటే ఒక ఎకరాకు 25వేల నుండి లక్ష దాకా వసూలు చేస్తున్నారు. ఇక చిన్న చిన్న సమస్య లు ఉన్న విలువైన భూములకు అయితే లక్షన్నర దాకా రెవెన్యూ సిబ్బంది డిమాం డ్ చేస్తున్నారు. భూముల కొలతల్లో ఏమైనా తేడాలుంటే సర్వే కోసం రైతులు చలానా కట్టినా సర్వేయర్లు మాత్రం భూమి విలువను బట్టి 10వేల నుండి 50వేల వరకు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు.డబ్బు ఎవరు ఎక్కువ ఇస్తే వారికే ముందు పని జరుగుతుంది. లంచం ఇవ్వని రైతుల భూములను సర్వేయర్లు ముఖం కూడా చూడరు. దీంతో రైతులు తాహశీల్దారు కార్యాలయం చుట్టూ రోజుల తరబడి కాల్లు అరిగేలా తిరుగుతున్నా డబ్బు ముట్టజెప్పందే పని కాదంటూ కరా కండిగా చెబుతున్నారు. యండల సర్వేయర్లు ఏడాదికి లక్షలాది రూపాయలు వసూళ్ళకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### బ్రోకర్లదే హవా

తహశీల్దార్ కార్యాలయంలో బ్రోకర్లదే హవా వారే కుల కుటుంబ ఇతర దృవీకరణ కోసం వచ్చే ప్రజల నుండి బారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. లంచం ఇచ్చిన వారి పత్రాలు నేరుగా డోర్ డెలివరీ చేయడం గమనార్హం ఈ విషయమై ఏవరైనా ప్రశ్నిస్తే ప్రొటోకాల్‌కు మా జీతాలు నుండి డబ్బులు పెట్టలేమని సిబ్బంది నుండి సమాదానం వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తహశీల్దారు కార్యాలయంలో జరుగు తున్న అవినీతి పర్వం పై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జగన్ హయాంలోనే
# సామాజిక సమానత్వం

## రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి ఎం.నాగార్జున

రాజంపేట అర్బన్, డిసెంబరు 12 ప్రభాతవార్త



రాష్ట్రంలో జగన్‌హయాంలోనే సామాజిక సమానత్వం జరిగిందని అందుకే ధైర్యంగా రాష్ట్రంలో సామాజిక సాధికార బస్సు యాత్రలు చేపడుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి ఎం.నాగార్జున పేర్కొన్నారు. మంగళవారం బస్సు యాత్రలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి మేరుగ నాగార్జున కర్నూలు మాజీ ఎంపి బుట్టా రేణుకాతో కలిపి మీడియాతో మాట్లాడారు. సామాజిక సమానత్వం అంటే మాటల్లో కాదని, చట్టసభల్లో ఆయా బడుగు బలహీనవర్గాలకు ఉన్నత పదవులు ఇవ్వడమేగాకుండా రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయాల్లో కూడా అమలు చేసి చూపిం చిందని పేర్కొన్నారు. చంద్రబాబు రాజ్యాంగాన్ని అవమానించేలా దళితు లను కించపరిచారన్నారు. 2.40 లక్షల కోట్లు బడుగు బలహీనవర్గాల ప్రజ లకు పథకాల ద్వారా నేరుగా ఇచ్చారన్నారు. ఈ పథకాల ద్వారా ప్రజల తల సరి ఆదాయం పెరిగిందనాన్రు. వైఎస్ జగన్‌పాలన వల్ల అన్నివర్గాల్లో సమానత్వం వచ్చిందన్నారు. ఈ సమానవత్వం వల్ల ప్రతిఒక్కరు రాజ్యాంగ పదవుల్లో అందరి తో సమానంగా కూర్చుకుంటున్నారన్నారు. అందువల్లే ధైర్యంగా ప్రజల్లోకి వస్తు న్నామని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక విప్లవం భావి తరాలకు దిక్సూచిగా నిలువనున్నదని పేర్కొన్నారు. ప్రతిఒక్కరికి సమానంగా రాజ్యాధికారం ఇవ్వాలన్న విధానంతో ముందుకెళుతున్నామన్నారు. మంగళగిరిలోను ఒబిసికి అవకాశం ఇస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ అవకాశాన్ని పోగొట్టుకోకుండా మళ్లీ మనం నిలుపుకోవాలని కోరారు. గ్రామస్థాయి నుంచి అభివృద్ధి తీసుకు వస్తున్నా మని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం కావాలంటే రానున్న ఎన్నికల్లో మనం రెండుసార్లు రాజంపేట ఎమ్మెల్యేగా గెలిచిన మేడా మల్లికార్జునరెడ్డిని ఆదరించాలన్నారు. మరోమారు మల్లికార్జునరెడ్డిని రాజంపేట ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు. విలేకరుల సమావేశంలో రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గుల్జార్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించండి

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు12 ప్రభాతవార్త:



అధికారులు సమన్వయంతో ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీపీ సభాభవనంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా గ్రామ సమస్యలు, నాడు-నేడు పనులు, తాగునీరు, జగనన్న కాలనీల సమస్యలు, పాఠశాలల అభివృద్ధి, 1వ విడత అసైన్‌మెంట్ తదితర విషయాల గురించి అధికారు లతో సమీక్షించారు. దిన్నెపాడు, కోనంపేట, ఎర్రగుడి, కాకుళ వరం గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి తాగునీటి సమస్య తలెత్త కుండా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. పక్కా గృహాల నిర్మించుకున్న వారికి బిల్లుల్లో జాప్యం జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, తహసీల్దార్ ఉదయశంకర్‌రాజు, ఎంఈవోలు చక్రేనాయక్, వెంకట సుబ్బయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ ఛైర్మన్ విజయభాస్కర్, మండల సర్వేయర్ కరీముల్లా, అన్ని ఉద్యానవన శాఖాధికారి నాగమణి, డాక్టర్లు సిద్దయ్య, ధరణి కుమార్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికార బస్సు యాత్రలో మంత్రి నాగార్జునరెడ్డి



రాజంపేట,డిసెంబర్ 12,ప్రభాతవార్త:

రాజంపేట పట్టణంలో,నియోజకవర్గం లో మెరుగైన అభివృద్ధి జరగాలంటే,ముడవ సారి మేడా మల్లికార్జునరెడ్డిని రాబోయే ఎన్నికలలో మంచి మెజారిటీ తో గెలిపించి మరింత మెరుగైన అభిదృద్ధి పొందాలని,రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున కోరారు. మంగళవారం రాజంపేటలో చేపట్టిన సామాజిక, సాధికార బస్సు యాత్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడారు.రాష్ట్రంలో వై.సీ.పీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు,ఏ ప్రభుత్వం దేశంలో నే చేపట్టలేదన్నారు. రాష్ట్రములో అన్ని కులాలు మతాలకు అన్ని రంగాలలోనూ,అన్ని కులాలలోను అందర్నీ సమానంగా చూసి అందరూ ఒక్కటే నన్న సమానత్వాన్ని,అన్ని కులాలు మతాలలో తెచ్చి పెట్టిన ఏ.పీ రాష్ట్ర ముఖ్యమంత్రి,జగన్మోహన్ రెడ్డే నని తెలిపారు.అనంతరం మాజీ మంత్రి బుట్టా రేణుక మాట్లాడుతూ జగనన్న పాలన ప్రజలకు ఎంతో సుపరిపాలన అందించిం దన్నారు. ఇలాంటి నాయకుడు మన రాష్ట్రానికి మళ్ళీ ముఖ్య మంత్రిగా ఎంతో అవసరం అన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసి ప్రజలచే ఛీఅనిపించుకున్న ప్రభుత్వం,అలాంటి ముఖ్యమంత్రి మళ్ళీ రావాలని ప్రజల్లోకి వస్తున్నారంటే,ఇంకా ప్రజలను ఎంత మోసం చేయాలన్నది ప్రజలే గమనించగలరన్నారు. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి నియోజకవర్గం ప్రజల్లో మంచి ప్రజానాయ కుడుగా పేరుతెచ్చుకున్నారన్నారు. మూడవసారి కూడా ఈ యనను గెలిపిస్తే మంచి అభివృద్ధి పాలనను అందించి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజక వర్గంగా పేరు తెస్తారనే నమ్మకం ఎమ్మెల్యే మేడా తనకు కల్గుతుందని ఆమె కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి మాట్లాడుత ఏపీ రాష్ట్రానికి జగనన్న సి.ఎం.కావడం రాష్ట్రప్రజలు చేసుకొన్న పుణ్యమన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి పాలనలో తనకు ఎమ్మెల్యే కావడం ప్రజలకు సేవలంధించే భాగ్యం కల్గడం,ఎన్నో జన్మల పుణ్యం అన్నారు.అనునిత్యం ప్రజల కోసం తపిస్తూ,ప్రజా ప్రతినిధులను ప్రజల వద్దకు పంపి ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని ఆదేశించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డే నని దేశంలోనే ఇలాంటి ముఖ్యమంత్రి లేరన్నారు. ఏపీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకొంటున్నారు.ఈ బస్సు యాత్ర కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి,రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సేవలు అభినందనీయం



బద్వేలు , డిసెంబర్12 ప్రభాతవార్త

టీడీపీ బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సేవలు మరువలేనివని తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు గుండు సుధారాణి, నియోజకవర్గ అద్యక్షురాలు మాచుపల్లి లక్ష్మిదేవి, 33వ వార్డు కౌన్సిలర్ మిత్తి కాయల సునీత యాదవ్, పోరుమామిళ్ల సర్పంచ్ మాబున్నిసా అన్నారు. మాజీ ఎమ్మెల్యే తోనే నియోజక వర్గం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. 2000 సంవత్సరంలో వారి తండ్రి బిజివేముల వీరారెడ్డి మరణానంతరం రాజకీయ రంగ ప్రవేశం చేసిన విజ యమ్మ 23 సంవత్సరాలుగా బద్వేలు నియోజక వర్గంలో టీడీపీ సమర్దవంతంగా నడు పుతూ మహిళా శక్తికి నిదర్శనంగా నిలిచిందన్నారు. టీడీపీ అభివృద్ధికి అహర్నిషలు కృషిచేస్తున్న విజయమ్మ నిండునూరేల్లు ఆరోగ్యంగా ఉండాలని మహిళలకు స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో యువనేత రితేష్ కుమార్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ రంతుతో పాటు పలువురు టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొ న్నారు. కాశినాయన మండలం వడ్డమాను గ్రామంలో టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ ప్రసాద్, మస్తాన్, కొంకుల రాంబాబు, శివయ్య స్వామి, కొంకుల రామక్రిష్ణ పాల్గొన్నారు.




## యల్లటూరి ఆధ్వర్యంలో
# యాత్రికులకు... అన్నదానం

రాజంపేట,డిసెంబర్ 12,ప్రభాతవార్త



తిరుమల పాదయాత్ర చేపట్టిన భక్తులకు, రాజంపేట జనసేన నాయకుడు యల్లటూరి శ్రీనివాస రాజు మంగళవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన సుమారు 5000వేల మందికి అన్నప్రసాధాలను అందజేశారు. ఈ సంద ర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడారు. తిరు మల పాదయాత్ర చేసే భక్తులకు అన్న దానం చేసే భాగం తనకు దేవుడు కల్పిం చడం ఎన్నో ఏళ్లుగా తాను చేసుకున్న పుణ్యము,భాగ్యం అన్నారు. శ్రీ దేవర కొండభానుమూర్తి శర్మ రాజంపేట మండ లం హస్త వరం చెర్లోపల్లి నుంచి తలపెట్టిన 31వ తిరుమల మహా పాదయాత్ర సోమవారం తిరుమల చేరుకున్న సందర్భంగా డిఆర్‌డిఎ మాజీ అధికారి, రాజం పేట నియోజకవర్గం జనసేన నేత యల్లటూరి శ్రీనివాస రాజు తిరుమల క్షేత్రంలో పాదయాత్ర భక్తులకు సుమారు 5000 మందికి అన్నదానము ప్రసాదాలు పెట్టారన్నారు. ఈ సందర్భంగా దేవరకొండ భానుమూర్తి శర్మ మాట్లా డుతూ భవిష్యత్తులో శ్రీనివాసరాజుకు దేవుడు ఇలాంటి అవకాశాలు ఎన్నో కల్పించి,మరిన్ని ఉన్నత పదవులు అలంకరించే అవకాశం కల్పించి ఎల్లవేళలా ప్రజాసేవలో ఉండేటట్లు చూడాలన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ భానుమూర్తి శర్మ వంటి ఆధ్యాత్మిక గురువు పాదయాత్రలో పాల్గొనడం తనకు ఇలాంటి అవకాశం కల్పిం చడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు. భవిష్య త్తులో ఎటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకైనా తన వంతు సహాయ సహకారాలు అందచేస్తానని తెలిపారు.

# ఎన్నికలకు సన్నద్ధం కావాలి

## నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్





కడప క్రైం, డిసెంబరు12 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని ఎలాంటి ఘటనలు జరగకూడదని భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్లకు ట్రబుల్ మాంగర్ల కు, చెడు నడత కల వారికి క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ చేయాలన్నారు. వారి కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశిం చారు. జిల్లాలో వివిధ క్రిమినల్ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న రౌడీషీటర్లకు సాక్షాధారాలతో శిక్షలు పడేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. తద్వారా వారి అక్రమ కార్యకలా పాలకు, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసేందుకు వీలుంటుం దన్నారు. దిశ ట్రాక్ కేసులు అనగా మహిళలు బాధితులుగా ఉన్న కేసులు, ఫోక్సో తదితర ఫాస్ట్ ట్రాక్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి కేసుల విచారణ త్వరితగతిన పూర్తయి ముద్దా యిలకు శిక్ష పడేలా చూడాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ తుషార్ డూడి, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ప్రవీణ్ కుమార్, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

## కిశోర్‌కుమార్‌రెడ్డి పర్యటనతో నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం

కలికిరి, డిసెంబరు12 ప్రభాతవార్త:



మండలంలోని గుట్టపాలెం పంచాయతీలో మంగళవారం పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పర్యటించడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం వచ్చింది. మంగళవారం గుట్టపాలెం పంచాయతీలోని సాముకుంటవారిపల్లి, దిగువ కంబంవారిపల్లె, వై.కె.పల్లి, యాదలవారిపల్లి, అశ్విరెడ్డిగారిపల్లి, వాడవాండ్లపల్లె గ్రామాల్లో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి తెదేపా అమలు చేయనున్న ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కిశోర్‌కుమార్‌రెడ్డి ప్రజలను కోరారు. తమ నాయకుడు తమ గ్రామానికి విచ్చేస్తున్నాడని తెలియగానే అధిక సంఖ్యలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని కిశోర్‌కుమార్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. గుట్టపాలెం పంచాయతీలో కిశోర్‌కుమార్‌రెడ్డి పర్యటించి అటు టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు జోష్ నింపుతూ మరో పక్క గ్రామ ప్రజలకు తెదేపా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, టీడీపీ సీనియర్ నాయకులు నల్లారి లక్ష్మీకర్‌రెడ్డి, నల్లారి చంద్రకుమార్‌రెడ్డి, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షులు నిజాముద్దీన్, సీనియర్ నాయకులు సహదేవరెడ్డి, ఉత్తన్న, గుట్టపాలెం టీడీపీ నాయకులు కంభం వెంకటరమణారెడ్డి, వరుణ్‌కుమార్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, రాజంపేట టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు మోహన్, టీడీపీ మహిళా నాయకురాలు రోజా, గుట్టపాలెం నాయకులు రాజగోపాల్‌రెడ్డి, మదన మోహన్‌రెడ్డి, శేషాద్రి, అల్లావుద్దీన్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే చింతల

కలికిరి, డిసెంబరు12 ప్రభాతవార్త:



మండలంలోని గుట్టపాలెం పంచాయతీలో నూతనంగా నిర్మించిన పలు అభివృద్ధి పనులను, భవనాలను మంగళవారం పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రారంభించారు. గుట్టపాలెం పంచాయతీలో రూ.40లక్షల వ్యయంతో నూతన సచివాలయ భవనం, అలాగే రైతు భరోసా కేంద్రం, ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మించారు. ఈ అభివృద్ధి పనులు స్థానిక సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పనులు పూర్తి కావడం జరిగింది. మంగళవారం గుట్టపాలెం పంచాయతీకి గడప గపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి నూతన సచివాలయ భవనాలను, అభివృద్ధి పనులు ప్రారంభించారు. అనంతరం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైసీపీని గెలిపించాలని ఎమ్మెల్యే గ్రామస్థులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, కలికిరి మండలం వైసీపీ మైనార్టీ యువనాయకులు వేంపల్లె బావాజీ, కలికిరి మండలం వైసీపీ కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, గుట్టపాలెం వైసీపీ నాయకులు కంభం ద్వారకనాథ్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు సి.రత్నశేఖర్‌రెడ్డి, ఆర్.మధుసూదన్‌రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు, ఎంపీడీవో గంగయ్య, తహసీల్దారు భాగ్యలత, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వేణుగోపాల్‌రెడ్డి, ఏఈ చక్రపాణి, ట్రాన్స్‌కో ఏఈ ముజీబర్ రెహమాన్, మండల వ్యవసాయాధికారిణి మమతారెడ్డి, సచివాలయ సిబ్బంది, పంచాతీ కార్యదర్శి గోపీ, వీఆర్వో కదిరప్ప, కలికిరి మండలం ఇన్‌ఛార్జి ఎస్సై కృష్ణయ్య, కానిస్టేబుళ్లు వెంకట సిద్దులు, అమర్‌నాథ్, పలువురు పాల్గొన్నారు.

## నేడు తంబళ్లపల్లెలో కేంద్ర కరువు బృందం పర్యటన

– తహసీల్దారు శ్రీనివాసులు

తంబళ్లపల్లె, డిసెంబరు12 ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం కరువు ప్రాంతంగా ప్రకటించడం జరిగిందని ఈ కరువు నష్టాన్ని పరిశీలించడానికి కేంద్ర కరువు అధికార బృందం బుధవారం మండలంలో పర్యటించనున్నట్లు తహసీల్దారు శ్రీనివాసులు తెలిపారు. కేంద్ర కరువు బృందం ఉదయం 10 గంటలకు తంబళ్లపల్లె మండలంలోని ఎద్దులవారిపల్లి పంచాయతీలోని వేరుశనగ, వరి, మొక్కజొన్న, కంది, ఇతర నష్టపోయిన పంటలను పరిశీలిస్తారని తెలిపారు. మండలంలోని రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖాధికారులు, ఉద్యానశాఖాధికారులు హాజరై పంట నష్టం పరిశీలనలో రైతులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## నాదేళ్ళ మనోహర్ అరెస్టు అప్రజాస్వామికం

జనసేన పార్టీ నాయకులు రామాంజనేయులు




మదనపల్లె, డిసెంబర్ 12 ప్రభాతవార్త :

విశాఖపట్టణంలో శాంతియుతంగా నిరసనలు చేపట్టేందుకు విచ్చేసిన జనసేన పార్టీ పిఏసి ఛైర్మెన్ నాదేళ్ళ మనోహర్‌ను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు తెలిపారు. మంగళవారం బర్మావీధిలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైజాగ్‌లోని టైకూన్ కూడలిని ఆ ప్రాంత ఎంపి సత్యనారాయణ ఆయన స్వార్ధ ప్రయోజనాల కోసం నెలరోజులుగా మూయించారన్నారు. దీంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ కూడలిని తెరిపించే క్రమంలో మనోహర్ నిరసన వ్యక్తం చేసేందుకు వెలుతుండగా పోలీసులు అరెస్టు చేయడం జరిగిందన్నారు. మనోహర్‌ను వెంటనే విడుదల చేయకపోతే ఆందోళనకార్యక్రమాలు ఉదృతం చేస్తామన్నారు. బర్మావీధిలో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు.కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, దారం హరిప్రసాద్, నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, గోపాల్‌క్రిష్ణ, నాగరాజు, ధరణి, అనీల్‌కుమార్‌రెడ్డి, మల్లిక పాల్గొన్నారు.

## యువగళం 3వేల కిలోమీటర్ల పూర్తిపై అభినందన

జిల్లా బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్



కురబలకోట, డిసెంబర్ 12 ప్రభాతవార్త :

యువగళం నేత లోకేష్‌బాబు పాదయాత్రలో 3వేల కిలోమీటర్లను 219రోజుల్లో పూర్తి చేసుకొన్న సందర్భంగా జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్ అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా బిసిసెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, ప్రధాన కార్యదర్శి అయూబ్‌బాసా, శివశకుమార్, మోహన్‌రెడ్డి, జీవరత్న, బాలక్రిష్ణారెడ్డి, శంకర్‌రెడ్డి, అల్లంవల్లి పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాంకు తరలిరండి

తంబళ్లపల్లె, డిసెంబరు12 ప్రభాతవార్త:

తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం జిల్లా కలెక్టరు గిరీష పీఎస్ ఆధ్వర్యంలో జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి తరలిరావాలని స్పెషల్ ఆఫీసర్ జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి సంపప్ప పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఎంపీడీవో సురేంద్రనాథ్‌తో కలిసి అధికారులతో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 11 సచివాలయాల పరిధిలోని 21 పంచాయతీల నుంచి ప్రజలు తమ సమస్యలు పరిష్కారానికి తరలిరావడానికి అధికార యంత్రాంగం గ్రామాల్లో దండోరా ద్వారా విస్తృతంగా ప్రజల సమస్యల పరిష్కారానికి చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం వరకు జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కారానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట ఏవో ఆనంద్‌కుమార్, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారా తయారీపై ఉక్కుపాదం

– ఎస్సై లోకేష్‌రెడ్డి

తంబళ్లపల్లె, డిసెంబరు12 ప్రభాతవార్త:



మనుషుల ప్రాణాలతో చలగాట మాడుతున్న నాటు సారా తయారీపై ఉక్కుపాదం మోపుతామని ఎస్సై లోకేష్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన మండలంలోని కోటకొండ ఎగువ, దిగువ సుగాలితాండాల పరిధిలో సక్రమంగా వందుతున్న నాటు సారా స్థావరాలపై తన సిబ్బందితో మెరుపు దాడులు చేశారు. ఈ సందర్భంగా సుమారు 800 లీటర్ల నాటు సారా ఊట, తుమ్మచెక్క, సారా తయారు చేసే సామగ్రి ధ్వంసం చేశారు. నాటు సారా కాయడం చట్టరీత్యా నేరమని చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తప్పవన్నారు. ఈ నాటుసారా దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా, టిడిపి రెండు స్వప్రయోజనాల పార్టీలే

కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్

మదనపల్లె, డిసెంబర్ 12 ప్రభాతవార్త :



వైకాపా, తెలుగు దేశం పార్టీలు రెండూ స్వప్రయోజనాల కోసమే పాటుపడుతాయని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్ తెలిపారు. మంగళవారం ఆయన నియోజకవర్గంలోని నిమ్మనపల్లె మండలం వెంగంవారిపల్లె, బాలేపల్లి గ్రామాల్లో పర్యటించి ఇటీవల తుఫాన్‌తో దెబ్బతిన్న వరిపంటలను, చేనేత మగ్గాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైకాపా నేనుందుకు రావాలంటే అనే కార్యక్రమం, టిడిపి బాబే గ్యారంటి షూరిటి అన్న కార్యక్రమాలు చేపడుతూ స్వప్రయోజనాలకు పాటుపడుతున్నారు తప్పా ప్రజల అవసరాలను ఏ మాత్రం పరిగణలోకి తీసుకోలేదన్నారు. కాంగ్రెస్‌ను ఆదరించి వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే నిరుపేదల సంక్షేమం కోసం పార్టీ కృషి చేస్తుందన్నారు. రైతులకు ప్రభుత్వం తక్షణం పరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. అదే విధంగా చేనేతలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లె మండల అధ్యక్షులు ముభారక్‌ఖాన్, నాయకులు వై.సురేంద్రరెడ్డి, నాగరాజు, చలతపి, మహమ్మద్‌అలీ, పాలేటి, భద్రయ్య, శ్రీరాములు, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

## 17న శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహ ఆవిష్కరణ


మదనపల్లె, డిసెంబర్ 12 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డు వైజంక్షన్ వద్ద ఈనెల 17న బలజ జేఏసి నాయకుల ఆధ్వర్యంలో శ్రీక్రిష్ణదేవరాయుల కాంస్య విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని జేఏసి నాయకులు తెలిపారు. మంగళవారం వారు విగ్రహావిష్కరణకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలిజ కులస్థుల ఆరాధ్యదైవం శ్రీక్రిష్ణదేవరాయుల కాంస్య విగ్రహావిష్కరణతో ఏళ్ళనాటి బలిజల కళ నెరవేరుతున్నట్లు అవుతుందన్నారు. విగ్రహావిష్కరణకు రాష్టమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషా, చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లె శ్రీనివాసులు, కాపు కార్పోరేషన్ ఛైర్మెన్ అడపా శేషు, టిటిడి మాజీ సభ్యులు పోకల అశోక్‌కుమార్‌లు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ జేఏసి నాయకులు వైఎస్.మునిరత్నం, కత్తిరాజు, నాగరాజు, ఆంజినేయప్రసాద్, బివి.రమణ, ఆంజినేయకుమార్, ఆకుల క్రిష్ణమూర్తి, చంద్రశేఖర్, శివప్రసాద్, జయరామ్, భాస్కర్ పాల్గొన్నారు.

## బలిజ సంఘానికి సర్పంచ్ రూ.1.25లక్షలు విరాళం

మదనపల్లె, డిసెంబర్ 12 ప్రభాతవార్త :



బలిజసంఘానికి కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి రూ.1.25లక్షలు జేఏసి నాయకులకు విరాళంగా అందజేశారు. మంగళవారం సర్పంచ్ కార్యాలయంలో విరాళ నిధులను అందజేశారు. పుంగనూరు రోడ్డులోని వైజంక్షన్‌లో ఈనెల 17న శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహ ఏర్పాటు చేయనుండడంతో ఇందుకు అవసరమయ్యే డబ్బులను సర్పంచ్ జేఏసి నాయకులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ బలిజసంఘం అభివృద్దికి శాయశక్తులా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు భాస్కర్‌కుమార్(మహర్షి), ఆంజినేయకుమార్,ఆకుల క్రిష్ణమూర్తి, బోర్‌వెల్‌నాగరాజులు మాట్లాడుతూ సర్పంచ్ అడిగిన వెంటనే పెద్దమొత్తంలో నిధులు ఇవ్వడం అభినందనీయమన్నారు.

## క్యాంపస్ ఇంటర్వ్యూలో 26మంది ఉద్యోగాలకు ఎంపిక



మదనపల్లెక్రైం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 26మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ తెలిపారు. మంగళవారం చెన్నైను చెందిన సదర్ ల్యాండ్ సంస్థ తమ కళావాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. మొత్తం 45 మంది బిసిఎ, బిఎస్‌సి విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా అందులో ప్రతిభ కనపరచి 26మంది విద్యార్థులకు ప్రోగ్రామం అసోసియేట్ ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి వార్షిక వేతం మూడు లక్షలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.రమాదేవి, హెచ్‌ఆర్ గిరీష్, అధ్యాపకుడు మౌలాలి పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

మదనపల్లెక్రైం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలంకు చెందిన ఓ యువకుడు మంగళవారం ఆతహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. మదనపల్లె రూరల్ మండలం ఆరోగ్యవరం పోతుపేటకు చెందిన పెద్దిరెడ్డి కుమారుడు చైతన్య కుమార్(36) నిమ్మనపల్లె మండలం కొండయ్యగారిపల్లెలో ఓ చెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు ఎస్ఐ రామక్రిష్ణ తెలిపారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి మదనపల్లె జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నీటిగుంటలో పడి వ్యక్తి మృతి

మదనపల్లెక్రైం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలం బాహుదా కాలువ నీటి గుంటలో పడి చౌడేపల్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం తెలుగు చూసింది. ఘటనకు సంబంధించి ఎస్ఐ కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. చౌడేపల్లికు చెందిన నాగేశ్వరావు కుమారుడు విజయచంద్(38),నిమ్మనపనల్లె మండలం కొత్తపల్లెకు చెందిన వెంకటమ్మ 12ఏళ్ళ క్రితం వివాహం చేసుకొన్నాడు. వీరికి సుబాస్, లిల్లిజాస్మిన్ పిల్లులు కలరు. మృతుడు చౌడేపల్లి పోస్టాఫీసులో జిడిఎస్‌గా పనిచేసేవారని గతకొన్ని ఏళ్ళుగా సైకాలజికల్ వ్యాధితో భాదపడేవారని తిరుపతికి చెందిన మానసక్లినిక్ నందు వైద్యపరీలు అందిచేవారన్నారు. సోమవారం ఇంటికి రాకపోవడంతో మంగళవారం ఉదయాన్నే బాహుదానది కాలువ నందు నీటిలో పడి మృతి చెందినట్లు భార్య, బంధువులు గుర్తించి పోలీసులకు తెలిపారన్నారు. మృతదేహాన్ని పరిశీలించి పంచానమా అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లె జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఎస్ఐ రామక్రిష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## హెల్పింగ్‌మైండ్స్‌చే రక్తదాన శిబిరం

మదనపల్లెక్రైం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :



మదనపల్లె రిలయన్స్ మార్ట్‌స్టోర్‌లో హెల్పింగ్‌మైండ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో రిలయన్స్ మార్ట్ సిబ్బంది కస్టమర్లు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. హెల్పింగ్‌మైండ్ వ్యవస్థాపకులు బబూబక్కర్‌సిద్దిక్ మాట్లాడుతూ దశాబ్దకాలం నుండి ఎన్నో రక్తాదాన శిబిరాలు నిర్వహించి వేలాదిమంది రక్తదానం చేసేలా తమ సంస్థ కృషి చేస్తోందని తెలిపారు. ప్రపంచ రిటైల్ దినోత్సవంలో భాగంగా రిలయన్స్ మార్ట్‌లో 22మంది రక్తదానం చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. మార్ట్ మేనేజర్ జయప్రకాష్ మాట్లాడుతూ 18ఏళ్ళు నిండి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ అసిసెటంట్ స్టోర్ మేనేజర్ తపాలా భాస్కర్, సిబ్బంది, సురేంద్రసాయి, నిశాంత్ రెహమత్, క్రిష్ణవేణి, అమీన్‌భాను, హెల్పింగ్‌మైండ్స్ సభ్యులు దినేష్, పురుషోత్తం, సోము తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ ఆలయంలో లక్షదీపోత్సవం

రామసముద్రం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని దిగువపేటలో వెలసిన శ్రీ చంద్రశేఖర్ స్వామి ఆలయంలో కార్తీకమాసం చివరివారం కావడంతో లక్ష దీపోత్సవం నిర్వహించారు. అలయ అర్చకులు బాల స్వామి ఆద్వర్యంలో శ్రీచంద్రశేఖర్‌స్వామికి ఉయదం అభిషేకాలు రుద్రాభిషేకాలు నిర్వహించి, లక్ష దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు మహిళలు, ఉపవాసాలతో పెద్దఎత్తున వచ్చి లక్ష దీపోత్సవంలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలుఅందించడమే వికసిత్ భారత్‌యాత్ర

ములకలచెరువు, డిసెంబర్ 12 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించడమే వికసిత్ సంకల్ప భారత్‌లక్ష్యమని సర్పంచ్ రహమతుల్లా అన్నారు. మంగళవారం మండలంలోని కందుకూరు, కాట్నగల్లు గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రచార రథంలో కేంద్రం సంకల్పించిన పథకాల గురించి దృశ్యమాలిక ద్వారా వివరించారు 2047లో ప్రపంచంలోనే భారతదేశం మొదటిస్థానంలో నిలపడానికి కృషి చేయాలన్నారు. అధికారులు కేంద్రం అందించే పథకాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి శివన్న, ఎంపిటిసి కేశవ, బాజాపా నాయకులు మల్లెం శివయ్య, గోరంట్ల రమేష్, నరసింహులు, రామయ్య, శీనా తదితరులు పాల్గొన్నారు.

## రసూల్ సాబ్ మృతికి మాజీ ఎమ్మెల్యే సంతాపం

తంబళ్లపల్లె, డిసెంబరు12 ప్రభాతవార్త:

తంబళ్లపల్లె సర్పంచ్ నీలూఫర్ మామ, మైనుద్దీన్ తండ్రి పంచాలమర్రి రసూల్ సాబ్ అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ, మాజీ ఎంపీపీ టీఎన్ అనసూయమ్మలు రసూల్ సాబ్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి వవారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. రసూల్ సాబ్ వివాదరహితుడని కుల మతాలకు అతీతంగా సమాజంలో మంచి పనులకు సహకరిస్తూ పిలిస్తే పలికే మంచి వ్యక్తి అన్నారు.

## రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిమాండ్లపై ధర్నా



పీలేరు, డిసెంబరు 12 ప్రభాతవార్తః

స్థానిక డిపో ఆవరణంలో యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈధర్నాలో పలు డిమాండ్లపై కార్మికులు దర్నా నిర్వహించారు. ఈపీఎఫ్95, సీపీఎస్‌పై ఆప్షన్ నిలుపుదల చేసి ఉద్యోగి ఎప్పుడైన ఇచ్చుటకు అవకాశం కల్పించాలి, 2017లో అరియర్సు ఉద్యోగులందరికిఒకేసారి చెల్లించి తద్వారా ఈపీఎఫ్95కు చెల్లింపు చేసుకుని హైర్ పెన్షన్ పొందుటకు అవకాశం కల్పించాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు ఈహెచ్ఎస్ నుంచి మినహాయించి సంస్థలో ఇది వరకు ఉన్న పరిమితి లేని వైద్య సౌకర్యం కల్పించాలి, సంస్థలో రిటైర్ అయిన ఉద్యోగస్తులకు బాకీ ఉన్న అన్ని బకాయిలను వెంటనే చెల్లించాలి, నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న అప్పీళ్లను త్వరగా పరిష్కరించాలని , మెడికల్ లీవులు పొందిన ఉద్యోగులందరికి పూర్తి జీతం ఇవ్వాలి, తదితర డిమాండ్లతో పెద్దఎత్తున దర్నా చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పీఎస్‌ఎంరాజు, సీవి.రమణ, సుబ్బరామయ్య, గ్యారేజీ కార్యదర్శి ఆనంద్, బీఆర్‌బీ నాయక్, ఎంహెచ్‌నాయుడు, ఆది, రెడ్డి, రఫీ, ఎంజీ రెడ్డి తదితర కార్మికులు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

దువ్వూరు, డిసెంబరు12 ప్రభాతవార్త:



దువ్వరులో బుధవారం అయ్యప్పస్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు గోవింద స్వామి తెలిపారు. బుధవారం సాయంత్రం నుంచి స్థానిక గంగమ్మ దేవాలయం నుంచి దువ్వూరు పురవీధుల గుండా వినాయక స్వామి దేవాలయం వరకు గ్రామోత్సవం జరగనుంది ఇందులో అయ్యప్ప స్వామితో పాటు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి, శివపార్వతుల ఊరేగింపుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదుకు చెందిన అయ్యప్ప స్వాముల గీతాలాపన, కోలాటాలతో మంగళవాయిద్యాలతో కలశ ఉత్సవం, దీపోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం వినాయక స్వామి గుడి వద్ద అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన పోస్టరును ఆవిష్కరించారు.

## రాష్ట్ర పాఠశాలల కన్వీనర్‌గా సాయిహితేష్

మదనపల్లెక్రైం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :



ఢిల్లీలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇంద్రప్రస్త నగరంలో ఈనెల 7,8,9,10న జరిగిన 69వ జాతీయ మహాసభలో ఏపి నూతన రాష్ట్ర పాఠశాలల కన్వీనర్‌గా సాయిహితేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏబివిపి కార్యకర్త జీవితాన్ని ప్రారంభించి గతంలనో మదనపల్లె నగర్ కార్యదర్శిగా, బాగ్‌కన్వీనర్‌గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, రాష్ట్ర కార్యసమితి సభ్యుడుగా బాధ్యతలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సాయిహితేష్ మాట్లాడుతూ నాపై రాష్ట్ర స్థాయి బాధ్యత ఇచ్చిన రాష్ట్రశాఖకి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని విద్యారంగం సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు.

## తహశీల్దారు నిర్లక్ష్యంపై దర్నా నిర్వహిస్తాం

దళిత ప్రజా సంఘాల నాయకులు

కేవి.పల్లె, డిసెంబరు 12 ప్రభాతవార్తః



మండలంలోని దళిత సమస్యల పరిష్కారం కోసం తహశీల్దారును కలిసి దళితులకు సంబంధించినటువంటి సమస్యలు ఎక్కువగా ఉన్నందువలన పరిష్కారం కోసం తహశీల్దారును కలిసి మండలంలోని ఎస్సీ, ఎస్టీ, మానిటరింగ్ సమావేశం, సివిల్ రైట్సుడే జరిపి దళితుల సమస్యలను పరిష్కరించమని విజ్ఞప్తి చేయగా సదరు సమావేశం మండలంలో కాదు, డివిజన్ స్థాయిలో జరుగుతుంది. మీ సమస్యలు అక్కడ చెప్పుకోండని అవమానించి దళితులను బయటకు పంపేశారు. వెంటనే దళిత సంఘాల నాయకులు ముల్లంగి చంద్రయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలిపారు.ఈనిరసన కార్యక్రమంలో పాల్గొన్నటువంటి దళితులు నాయకులు అందరిపై తమశీల్దారు కేసులు పెట్టించారు. మండలంలోని దళితుల భూసమస్యలు, స్మశానవాటికలు, జనన మరణ దవపత్రాలు, గ్రామ కంఠ నివాస స్థల సర్టిఫికేట్లు వీటిపై నగదు వసూలు చేస్తున్నారు. జగనన్న భూ పంపిణీ పథకంలో నిజమైన భూమిలేని నిరుపేద దళితులకు న్యాయం జరగడం లేదు. దళితులకు సంబంధించి డీకేటీ భూములు 20 ఏళ్లు పైబడినటువంటి భూములకు ఒరిజినల్ భూములు చేయడానికి రూ.20వేలు వసూలు చేస్తున్నారు. ఇందులో కూడా దళిత ప్రజలకు అన్యాయం జరుగుతుంది. పై విషయాన్నింటిపై కలెక్టర్ గారికి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కేవి.పల్లెలో జేసీ, ఆర్డీవో ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదు. మా దళితుల నాయకులకు పై అదికారులు స్పందించని కారణంగా గడప గడపకు మన ప్రబుత్వం కార్యక్రమంలో కేవి.పల్లె హెడ్ క్వార్టర్‌లో ఎమ్మెల్యేగారికి ఫిర్యాదు చేశామన్నారు. కావున దీనికి నిరసనగా దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 16వ తేదీ శనివారం నిరసన కార్యక్రమం చేపడుతామని తెలియజేశారు. కేవి.పల్లె మండల తహశీల్దారు అవినీతిపై వెంటనే విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అలా తీసుకోని యడల అన్ని ప్రజా సంఘాలని కలుపుకుని జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు ముల్లంగి చంద్రయ్య, సుధాకర్‌బాబు, ప్రేమ్‌కుమార్, కిన్నెర తిమ్మయ్య, ప్రసాద్, నిరంజన్, బ్రహ్మయ్య, పీవి.రమణ, సుభాష్, మల్లికార్జున, పార్ధసారధి, నారాయణ, రామాంజులు, పురుషోత్తం, తాతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చెయ్యాలి

నిరవధిక సమ్మెలోకి జీడీఎస్ ఉద్యోగులు



పీలేరు, డిసెంబరు 12 ప్రభాతవార్తః

కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సు మేరకు సీనియర్ జీడీఎస్ ఉద్యోగుల 12,24, 36 సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చే యాలని జీడీఎస్ ఉద్యోగు లు డిమాండు చేశారు. తిరుపతి డివిజన్ పరిధిలోని పీలేరు బ్రాండ్ ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ సంయుక్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్లారు. జీడీఎస్ ఉద్యోగుల దేశవ్యా ప్తంగా నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం పీలేరు ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఏఐజీడీఎస్ యూనియన్ పీలేరు సబ్ డివిజన్ కార్యాదర్శి ఖాదర్‌బాషా, అధ్యక్షులు మస్తాన్ మాట్లాడుతూ ఆశాస్త్రీయమైన ఆచరణకు సాధ్యం కాని లక్ష్యాల కోసం జడీఎస్‌లను వేధించడం వారిపై ఒత్తిడి చేయడం ఆపివేయాలని, గ్రాట్యూటీ రూ.5లక్షలకు పెంచాలని, పెయిడ్ లీవును 180 రోజులు వరకు దాచుకుని నగదుగా మార్పుకు నే సౌకర్యం కల్పించాలని జీడీఎస్ ఉద్యోగుల సామూహిక బీమా రూ.5లక్షలు వరకు మంజూరు చేయాలని అలాగే మెడికల్, పెన్షన్‌సౌకర్యం కల్పించాలని తమను సివిల్ సర్వెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని 8 గంటల పని, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలను మంజూరు చేయాలని , ఇన్సెంటివ్ కమిషన్ పద్దతి రద్దుచేసి జడీఎస్ చేసే ప్రతి పనిని వర్క్‌లోడ్లోకి తీసుకోవాలని డిమాండు చేశారు. ఈసందర్బంగా వారు తపాలా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ కోశాధికారి రాధాకష్ణయ్య, శ్రీనివాసరావు, అయూబ్, సతీష్, సయ్యద్‌బాషా, లక్ష్మీపతినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్కు బౌన్సు కేసులో రెండేళ్లు జైలు శిక్ష

పీలేరు, డిసెంబరు 12 ప్రభాతవార్తః

చెక్‌బౌన్సు కేసులో రాయలసుదాకర్‌కు రెండేళ్లు జైలు శిక్ష విధిస్తూ పీలేరు అదనపు జూనియర్ సివిల్‌జడ్జి గాయిత్రీ మంగళవారం తీర్పు ఇచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి. పీలేరులో షీ యోగా సంస్థ కార్యదర్శి సుధాకర్‌కు పెప్సీ చలపతి (జేవీజే చలపతి) రూ.3లక్షలు, రూ.2లక్షలు విడివిడిగా రెండు చెక్కులు ఇచ్చారు. అయితే చలపతి చెక్కులను బ్యాంకులో వేయడంతో నగదు లేదని వాపసు చేశారు. దాంతో చలపతి స్థానిక అదనపు జూనియర్ సివిల్ కోర్టులో రెండు చెక్కులతో 2008లో కేసు వేశారు. అప్పటి నుంచి కేసు నడుస్తూ మంగళవారం న్యాయమూర్తి గాయిత్రీ ఒక్కో చెక్కుకు రెండేళ్లు వంతున జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. రాయలసుధాకర్ భార్య పీవీయస్ లక్ష్మీ గతంలో పీలేరు జడ్పీటీసీగా పనిచేశారు. ప్రస్తుతం షీ యోగా సంస్థ అధ్యక్షురాలుగా పీలేరు ప్రాంతంలో యోగా పై అందరికి శిక్షణ ఇస్తున్నారు.

## డికేటీ భూముల వివరాలు సక్రమంగా అందజేయాలి



దువ్వూరు, డిసెంబరు12 ప్రభాతవార్త:

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అసైన్‌మెంట్ భూములకు సంబంధించి డికేటి పట్టాలిచ్చిన వారి వివరాలు సక్రమంగా అందజేయాలని జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దారుకార్యాలయంలో డీకేటి భూములపై సిబ్బంది, వీఆర్వోలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల వారీగా గతంలో అసైన్‌మెంట్‌లో ఆమోదించబడి ఎంతమందికి పట్టాలిచ్చారు. పట్టాలిచ్చిన భూములలో ఇచ్చిన వ్యక్తి ఉన్నాడా, లేదా, ప్రస్తుతం ఆ భూమి ఎవరి చేతిలో ఉందనే విషయాలు సేకరించాలన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి డీకేటీ భూములపై విచారణ చేయాలన్నారు. కుటుంబంలో తండ్రికి ఇచ్చి ఉంటే అతని వారసుల సర్టిఫికెట్ తీసుకొని వివరాలు నమోదు చేయాలన్నారు. పట్టా ఇచ్చిన కుటుంబం వారు కాకుండా వేరే వారుంటే అటువంటివి పంపరాదన్నారు. అనంతరం తెలుగు గంగ బంగ్లాలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోలు బంకు స్థలాన్ని పరిశీలించారు. ఏఈ నివాస గృహం, ఆఫీసు, తెలుగు గంగ క్వార్టర్స్ తొలగించాలని సూచించారు. 2, 3 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రమాకుమారి డీటీ ఆలీఖాన్ , సిబ్బంది పాల్గొన్నారు.

## ఖరీఫ్‌లో సాగు చేసి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి



రామాపురం, డిసెంబరు12 ప్రభాతవార్త:

మండలంలోని కల్పనాయుని చెరువు, గోపగోడిపల్లి గ్రామాల్లో ఈ ఏడాది 2023లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వేరుశనగ, వరి పంట పొలాల్లో దెబ్బతిన్న పంటలను మంగళవారం జిల్లా వ్యవసాయాధికారి చంద్ర నాయక్ పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వరి వేరుశనగ పంటలు వర్షం రాకపోవడంతో పూర్తిగా ఎండిపోయాయని ఈ విషయంపై బుధవారం కేంద్ర బృందం పంటలను పరిశీలించడానికి గ్రామాలకు వస్తున్నారని రైతులకు తెలిపారు. మీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఇంకా ఏవైనా సమస్యలున్న వారికి తెలపాలన్నారు. ఆయన వెంట ఏవో నాగమణి, మండల ఉపాధ్యక్షుడు బాబు, నాయకులు వెంకట రామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్ అరెస్టు అప్రజాస్వామికం



బద్వేలు ,డిసెంబర్12 ప్రభాతవార్త :

విశాఖలో టైకూన్ జంక్షన్ మూసివేతను నిరసిస్తూ శాంతియుతంగా నిరసన తెలపేందుకు వెళుతున్న జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమి ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బసి వి రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీ అకృత్యాలు నానాటికి మితిమీరిపోతున్నాయని, ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని, వైసీపీ ప్రభుత్వం కేవలం తమ అధికారానే చూసుకుంటోంది తప్ప జరగబోయే రోజులలో తమ పార్టీ భవిష్యత్తును విస్మరిస్తోందన్నారు. ఎవరైనా ప్రజలకు మద్దతుగా నిలిస్తే వారిని అరెస్టు చేయడం లేదా తప్పుడు కేసులు పెట్టడం లాంటి ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ఆ పార్టీ పటిష్టతను దెబ్బతీస్తున్నాయనే విషయాన్ని గుర్తించడం లేదన్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా, లేక నియంతృత్వ పాలనలో ఉన్నామా అనేది అర్థం కావడం లేదని వాపోయారు. ఇప్పటకైనా వైసీపీ ప్రభుత్వం తమ పద్ధతి మార్చుకోకపోతే ఇందుకు భారీమూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బాల నరసింహులు, తరుణ్, మండల నాయకులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులో అగ్ని ప్రమాదం

### అగ్నిమాపక సిబ్బంది చొరవతో తప్పిన పెను ప్రమాదం


బద్వేలు,డిసెంబర్12 ప్రభాతవార్త:



బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని పోరుమామిళ్ల రోడ్డు లక్ష్మీపాళెం వద్ద ఉన్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర (గురు) స్టీమ్ అండ్ బాయిల్ రైస్‌మిల్లులో మంగళవారం ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. వివరాలలోకెళితే రోజులాగే రైతుల వడ్లు ఆడిస్తున్నటువంటి రైస్ మిల్లులో ఉన్నట్లుండి వెల్వేటర్ బెల్టు తెగిపోవడంతో మంటలు చెలరేగాయి. ఈ దశ్యాన్ని చూసిన మిల్లు ఓనర్ చాట కొండు సత్యనారాయణ ప్రసాద్ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. వారు సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకుని చెలరేగుతున్న మంటలను అదుపచేసినప్పటికీ మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడుతూనే ఉన్నాయి. దీంతో ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్ కె. వెంకటసబ్బుయ్య, ఎల్‌ఎఫ్, బి.సుధాకర్, డీవోపీ చెన్నయ్య, ఎఫ్‌ఎం. గుర్రయ్యలు తక్షణమే నీటిలో ఫోమ్‌ను వాడి నీ టి ప్రెజర్ పెంచడం వలన మంటలు వెంటనే అదుపు చేశారు. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నప్పటికీ సుమారు రూ.20లక్షలు విలువ చేసే స్టీమ్ రైస్‌మిల్లులో రూ.1.50 లక్షలు నష్టపోయినట్లు తెలిసింది. అనంతరం మిల్లు యజమాని ఫైర్ సిబ్బంది సేవలను కొనియాడి వారి సేవలకు ధన్యవాదాలు తెలిపారు. సంఘటనా స్థలానికి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుఢు కేవి.సుబ్బారావు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, జొన్నలగడ్డ సుధాకర్‌తో పాటు పలువురు అగ్నిప్రమాద తీరుపై ఓనర్‌ను అడిగి తెలుసుకున్నారు.

## గాలివీడు కేజీబీవీ ప్రిన్సిపల్‌గా నీరజ

గాలివీడు, డిసెంబర్ 12(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా నీరజ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. పెండ్లిమర్రి కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో సీఆర్‌టీగా పనిచేస్తూ కొత్తగా ప్రిన్సిపల్ పోస్టుల నియామకంలో సెలెక్ట్ అయి ఇక్కడికి వచ్చారు. గాలివీడు కేజీబీవీలో ప్రత్యేక అధికారిణిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నీరజ మాట్లాడుతూ ఇక్కడి బాలికలకు మెరుగైన విద్యను అందించడానికి కృషి చేస్తానని, ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనవసతి కల్పించేందుకు చర్యలు తీసుకొంటానని స్పష్టం చేశారు.

## ఉత్సాహంగా జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు



రాయచోటి రూరల్, డిసెంబరు12 ప్రభాతవార్త:

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న కళాఉత్సవ్‌లో భాగంగా డైట్ కళాశాలలో జిల్లా స్థాయి ఉత్సవ్ పోటీలను సోమవారం ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ అజయ్‌కుమార్‌బాబు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఎవరికి వారే పోటాపోటీగా తమ కళా రూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కళా ఉత్సవ్ కోఆర్డినేటర్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం నేర్పిస్తే మరిన్ని మంచి ఫలితాలు వస్తాయన్నారు. వివిధ విభాగాలలో 13 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. 13 మంది విద్యార్థులు ఈనెల 14 మరియు 15 తేదీల్లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళా ఉత్సవ్ ఇన్‌ఛార్జి అసదుల్లా బాషాతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం



పీలేరు, డిసెంబరు 12 ప్రభాతవార్తః

రాష్ట్రంలో పేదల అభివద్ధి సంక్షేమమే రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. కలికిరి మండలంలోని గుట్టపాలెం పంచాయతీ ఎల్లంపల్లె, కుమ్మరపల్లె, జంగంపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చదివి వినిపించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కావాలని ప్రతిఒక్కరు జగనన్న మనసారా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ నూర్జన్, జడ్పీటీసీ పద్మజ, మండల కన్వీనర్ రమేష్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. యల్లంపల్లె నందు నూతనంగా నిర్మించిన ఆర్వో ప్లాంటును ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రారంభించారు. అనంతరం గొల్లపల్లె నందు నూతనంగా నిర్మించిన ఆర్వో ప్లాంటు, గుట్టపాలెం నందు నూతన సచివాలయ భవనం రైతు భరోసా కేంద్రం , ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండోనేపాల్ టెన్నిస్‌బాల్ క్రికెట్‌కు కేజిబివి విద్యార్థిని ఎంపిక

ములకలచెరువు, డిసెంబర్ 12 ప్రభాతవార్త :




ములకలచెరువు మండల కేంద్రంలోని కేజీబివి పాఠశాలకు చెందిన విద్యార్థిని రేఖ ఇండోనేపాల్ టెన్నీస్ బాల్ క్రికెట్‌కు ఎంపికైనట్లు పాఠశాల పిడిఎం రేష్మ తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ 29నుంచి వచ్చే ఏడాది జనవరి రెండవ తేది వరకు నేపాల్‌లోని పొఖ్రాఫ్ పట్టణంలో నేపాల్, భారత్, మద్య జరిగే సీరియస్‌లో ఈ విద్యార్థిని చోటు దక్కించుకొంది. ఏపి టెన్నీస్ బాల్ క్రికెట్ అసోసియేసన్ ప్రధాన కార్యదర్శి ఆర్‌డి ప్రసాద్, ట్రెజరనర్ చందన అన్వర్‌బాషా తెలిపారు. జమ్మూకాశ్మీర్‌లో అండర్-19 టెన్నీస్‌బాల్ క్రికెట్‌బాల్ చాపింయన్‌షిప్లో ఈ క్రీడాకారిని అందరి దృష్టి తన వైపుకు తిప్పుకొంది. మంచిఆట తిరును ప్రదర్శించడంతో నేపాల్‌లో జరిగే ఇండోనేపాల్ సీరియస్‌కు ఎంపికైంది.

## అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం పెంచాలి

పోరుమామిళ్ల ,డిసెంబర్12 ప్రభాతవార్త :

అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిబ్బంది తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద భారీ ఎత్తున దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలనుద్ధేశించి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో మాతృమరణాలు, శిశు మరణాలు తగ్గించేందుకు పోషకాహారం అందించడంలో, పిల్ల సమగ్ర అభివద్ధికి పథకం కృషి చేసిందన్నారు. ఈ పథకాన్ని మరింత బలోపేతం చేస్తామని ప్రకటించిన మోడీ అందుకు తగిన నిధులు కేటాయించకుండా ప్రైవేటు సంస్థల వారికి అప్పచెబుతోందన్నారు. నిత్యావసరధరలు నానాటకి పెరుగుతున్నా ప్రభుత్వం వారి వేతనాలు పెంచడంలో శీతకన్ను చూపుతోందన్నారు. తక్షణమే వారు ఎదుర్కొంటున్న స్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటి సభ్యురాలు ఓబుళాపురం విజయమ్మ, సీఐటీయూ నాయకులు చిన్న, జనవిజ్ఞాన వేదిక మండల కార్యదర్శి గుర్రయ్య, రమాదేవి, లక్ష్మిదేవి, శ్రీదేవి, విజయమ్మ, తదితర అంగన్వాడీ హెల్పర్లు, మిని అంగన్వాడీ లు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనకు సంక్షేమ పథకాలు



గాలివీడు, డిసెంబర్ 12(ప్రభాతవార్త):

దేశంలో పేదరిక నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శేఖర్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని నూలివీడు, పందికుంట గ్రామాల్లో విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమాలలో వివిధ ప్రభుత్వ అధికారులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం అందించే 17 పథకాల గురించి వాటి అమలు గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో అమలు జరుగుతున్న పథకాలను అర్హులకు వివరించారు. గ్రామ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందకపోతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌పై దాడి

కడప క్రైం, డిసెంబరు12 ప్రభాతవార్త:

కడప నగరంలోని వన్‌టౌన్ పీఎస్ పరిధిలో గత నెల 30న రాత్రి సమయంలో మహవీర్ సర్కిల్ లో తన ఆటోను నిలుపుకుని ఉన్న ఆరోగ్యస్వామి అదే ప్రాంతంలో గొడవపడుతున్న గుర్తు తెలియని వ్యక్తులను సర్దుబాటు చేసేందుకు ప్రయత్నించగా అతనిపై దాడి చేశారు. గాయపడిన ఆటో డ్రైవరు ఆరోగ్యస్వామి రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. అతని ఫిర్యాదు మేరకు కడప వన్‌టౌన్ ఎస్సై సిద్ధయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వివి కండ్రికలో వై ఎపి నీడ్ జగన్

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 12 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని వివి కండ్రికలో సర్పంచ్ శ్రీరామ్‌వినోద్ ఆధ్వర్యంలో వై ఎపి నీడ్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సుధాకర్‌రాజు, ఇఇ పిఆర్‌డి నాగార్జున తదితరులు పాల్గొని వైసిపి ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలను, అందులోని లాభాలను క్షుణ్ణంగా వివరించారు. ముఖ్యంగా జగనే ఎందుకు కావాలి అనేందుకు పలు అంశాలను వారు వివి కండ్రిక ప్రజలకు వివరించారు. పూర్తి స్థాయిలో వైసిపి ప్రభుత్వం ప్రజల కొరకు ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని మరింత లబ్ధి పొందే విధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### పేదల భూ పంపిణీలో ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 12 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతిగా పనిచేస్తూ ముఖ్యంగా నిరుపేదలకు భూ పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు భూ పంపిణీ చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో పని చేస్తున్నారని, అదేవిధంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని కోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట మండలాల్లో గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అసైన్‌మెంట్ కమిటీ సమావేశం ద్వారా నిరుపేదలకు మంగళవారం భూ పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే కొరముట్ల పేర్కొన్నారు. ముఖ్యంగా హరిజన, గిరిజన, బడుగు బలహీనవర్గాలకు ఈ భూ పంపిణీలో ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసినవారికి ఈ భూమిని అందజేస్తున్నామని అన్నారు. మండలంలో కుక్కలదొడ్డిలో ఎస్‌టిలు అయిన 63 మందికి ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ భూ పంపిణీ ఎట్టకేలకు మంగళవారం పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. ప్రతి నిరుపేద ప్రభుత్వం ఇచ్చిన భూమిలో చక్కటి వ్యవసాయాన్ని చేసుకుంటూ జీవనోపాదిని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు మాత్రమే ఈ భూపంపిణీ జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, రైల్వేకోడూరు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, సాయికిషోర్‌రెడ్డి, చెవ్వ శ్రీనివాసులరెడ్డి, సుధాకర్‌రాజు, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, రైల్వేకోడూరు తహశిల్దారు రామ్మోహన్, డిటి అమరేశ్వరి, ఆర్‌ఐ రాజశేఖర్, మిగతా మండలాలకు చెందిన తహశిల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చామంతిపూలు ధరలు లేక రైతు దిగాలు



రామసముద్రం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :

మండలంలో బంతిపూలు వేసిన రైతులకు ధరలు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. కనీస ధరలు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. కనీస ధరలు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు పంచాయతీలలో చెంబకూరు నారిగానిపల్లె, కాప్పల్లె, నడింపల్లి పంచాయితీలలో అధికంగా చామంతిపూలు సాగు చేస్తారు. ప్రభుత్వం స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు. చామంతి పంట వేయాలంటే రైతుకు ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి పెడితే పంట చేతికి వస్తుంది. ఎరువులు, మందులు బాగా వేయాలి. ప్రకృతుని నమ్ముకొని భూమిపై ఆధారపడి ఓ పంట పోతే మరోపంట వస్తుందన్న ఆశతో పూల పంటవేసి దిగుబడి బాగా వచ్చిన పంటకు గిట్టుబాటు ధర లేదు. చేసిన అప్పులు తీర్చలేక అప్పులు పాలైన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడల్ని విజయవంతం చేయాలి



పీలేరు, డిసెంబరు 12 ప్రభాతవార్తః

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీలేరు సర్పంచి జీనత్‌షఫీ తెలిపారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో పీలేరు నియోజకవర్గం పీడీ, పీఈటీ, డిజిటల్ సహాయకులు, వలంటీర్లుకు ఆన్‌లైన్ స్కోరింగ్ యాప్ నిర్వహణపై ఫెన్సింగ్ కోచ్ రవీంధ్రనాధ్, రాయచోటి టెక్నికల్ గైడ్ అజహర్ అలీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 15 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. క్రీడాకారులకు గ్రేటింగ్ ఇవ్వడంలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా అన్‌లైన్ స్కోరింగ్ విధానాన్ని అనుసరిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో స్కోరింగ్ కూడా చూసుకునే అవకాశం కూడా ఉందని తెలియజేశారు. ఈసమావేశంలో మండల అభివద్ధి అధికారి మురళీమోహన్‌రెడ్డి, ఎంఈఓ లోకేశ్వరరెడ్డి, వైసీపీ రైతు విభాగం నాయకుడు కాకులారం భాస్కర్‌రెడ్డి, పీడీలు, పీఈటీలు, డిజిటల్ సహాయకులు వలంటీర్లు పాల్గొన్నారు.

## మానవహక్కుల 75వ దినోత్సవం



రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 12 ప్రభాతవార్త

డిసెంబరు నెలలో అంతర్జాతీయ మానవహక్కుల 75వ దినోత్సవం రాజధాని లక్నోలో ఘనంగా జరిగినట్లు అంకిపల్లె భువనేశ్వర్ తెలిపారు. ఉత్తమ సేవా పురస్కారం అవార్డు అందించడం జరిగిందని, రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ ఉత్తమ సేవా పురస్కారం అవార్డును అందినట్లు తెలిపారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జె.శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ అజీమ్, యూత్‌సెల్ యశ్వంతి, రైల్వేకోడూరు సిటి మహిళా విభాగం అధ్యక్షురాలు మంజుల, కోడూరు కార్యదర్శి సౌందర్య తదితరులు పాల్గొని ఘనంగా 75వ అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు.

## మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమం



కేవి.పల్లె, డిసెంబరు 12 ప్రభాతవార్తః

మండలంలోని జిల్లేళ్లమంద పీహెచ్‌సీ వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి మంగళవారం మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంపై మార్గనిర్దేశకాల ప్రకారం వయస్సుకు తగిన విధంగా ఎవరైతే టీకాలు వేయించుకోకుండా ఉన్నారో అలాంటి లెఫ్ట్ అవుట్ డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారికి పూర్తిస్థాయిలో వందశాతం అందజేయడమే లక్ష్యంగా మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలు కలిగిన తల్లిదండ్రులు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలన్నారు. మండలంలోని గర్నిమిట్ట జిల్లేళ్లమంద, గ్యారంపల్లె పీహెచ్‌సీల వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ఈనెల 16న గ్రామాలలో ప్రత్యేక వ్యాక్సినేషన్ సెషన్స్ నిర్వహించడం ద్వారా టీకాలు అందజేయడం జరుగుతుందన్నారు. గర్భవతులు, తల్లిదండ్రులు సహకరించి వారి పిల్లలకు టీకాలు వేయించాలని, తద్వారా ప్రాణాంతకమైన పోలియో, క్షయ, కంఠసర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతం, హైపటైటీస్, మెదడువాపు , న్యుమోనియా వ్యాధుల నుంచి పిల్లలను రక్షించగలమని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో రమాదేవి, ఆరోగ్య పర్యవేక్షకురాలు గీతారాణి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు రితీష్‌రెడ్డి పాదయాత్రలో జన సునామి

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 12ప్రభాతవార్త:



కాశినాయన మండలంలో పల్లెపల్లెకు రితీష్ పాదయాత్ర జన సందోహం మధ్య అట్టహాసంగా సాగుతోంది. మంగళవారం వడ్డమాను, చిన్నాయపల్లె, కోడిగుడ్లపాడు, బసనపల్లె, చిన్నవరం, రెడ్డికొట్టాల పల్లెల మీద ఈ పాదయాత్ర సాగింది. ఈ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సామరస్యంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్రలో భాగంగా పల్లెపల్లెకు పోదాం పలకరిద్దాం సమస్యను పరిష్కరిద్దాం నినాదంతో ప్రజలను పలకరిస్తున్నామని వారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని రితీష్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ ఎమ్మెల్యే బొజ్జ రోశన్న, టీడీపీ ఉపాధ్యక్షుడు బంగారు గురువు రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, విజయకుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, సుబ్బారావు, సీతా వెంకటసుబ్బయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 30 కుటుంబాలు టీడీపీలోకి చేరిక

బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలంలోని వడ్డమాల పంచాయతీలో 30 కుటుంబాలు వైఎస్సార్ సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి మంగళవారం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సమక్షంలో చేరారు.

## సీడ్ వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలి

### - ఏఐడీఎన్‌టీడీసీ సభ్యులు హరికృష్ణ

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు12 ప్రభాతవార్త:



సంచార జాతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని దరఖాస్తు చేసుకున్న సభ్యుల అప్లికేషన్ త్వరగా వెరిఫికేషన్ చేయాలని ఏఐడీఎన్‌టీడీసీ సభ్యులు హరికృష్ణ పేర్కొన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంచార జాతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి వీఎంద్రకుమార్ వీటిని ప్రారంభించారని ఆయా పథకాలను కలిపి సీడ్ (స్కీం ఫర్ ఎకనామిక్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ డినోటిఫైడ్ ట్రైబ్స్) అని పిలుస్తారు. విద్యార్థులకు సివిల్ సర్వీసెస్, ఇతర పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, వైద్య, ఇంజినీరింగ్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సుల ఎంట్రన్స్ పరీక్షలకు ఉచిత కోచింగ్ ఇస్తారు. వచ్చే ఐదేళ్లలో 6250 మంది విద్యార్థులకు కోచింగ్ ఇవ్వనున్నారు. అలాగే 4.44లక్షల గిరిజన కుటుంబాలకు ఐదేళ్ల పాటు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తారు. వచ్చే ఐదేళ్లలో 4200 గృహాలను నిర్మిస్తారు. కార్యక్రమంలో సంచార జాతుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

### - ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్



కమలాపురం, డిసెంబర్ 12ప్రభాతవార్త:

అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలంటూ ఏఐటియుసి, సిఐటియు అంగన్వాడీ కార్యకర్తల యూనియన్ ఆధ్వర్యంలో కమలాపురం ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా మంగళవారం భైఠాయించి నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎస్. మంజుల ఏఐటియుసి ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పి. చంద్రశేఖర్, డి. రాణిచ అంగన్వాడీ వర్కర్స్ ప్రాజెక్టు నాయకురాలు జో ్యతిలు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కన్నా అదనంగా వెయ్యి రూపాయలు వేతనం ఇస్తామన్న జగన్‌మోహన్‌రెడ్డి మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న 2017 టిఏ, డిఏ ఇతర బకాయిల బిల్లులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు రామలక్ష్మి, భవాని, సులోచన, యశోధ, రమిజా, విజయలక్ష్మి, ప్రభావతి, మల్లీశ్వరి, లక్ష్మీదేవి, శుభరత్న, వసంత, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అస్సైన్మెంటు భూముల ఈకేవైసి వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ గిరీష పీయస్

రాయచోటి,డిసెంబర్12, ప్రభాత వార్త :

ముసాయిదా ఓటరు జాబితా సవరణకు సంబంధించి ఈ నెల 13లోగా ఈఆర్ఓ లాగిన్‌లో ఫారం 7 జనరేట్ కావాలని జిల్లా కలెక్టర్ గిరిష పియస్ నియోజకవర్గ ఎలక్ట్రోరల్ ఎన్రోల్మెంట్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలక్టరేట్ నుండి ముసాయిదా ఓటరు జాబితా సవరణ, రెవెన్యూ అంశాలపై ఆర్డీఓలు, నియోజక వర్గ ఈఆర్వోలు, తాహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నియోజక వర్గ ఈఆర్వోలు ముసాయిదా ఓటరు జాబితాలో పియస్సీ, డిఎస్సీ అంశం పరిష్కారంలో భాగంగా నేటి సాయంత్రంలోగా షెడ్యూల్ చేసి రేపటికల్లా ఫారం7 జనరేట్ చేయాలన్నారు. డిసెంబర్ 20వ తేదీ నాటికి ఫారం 7 ధరఖాస్తులను తప్పనిసరిగా పరిష్కరించాలని చెప్పారు. కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డీఓలు నియోజకవర్గ ఈఆర్వోలు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.